క్లుప్తంగా

ఘనంగా ముత్యాలమ్మ తిరునాళ్ల



ప్రసాదాలు స్వీకరిస్తున్న మంత్రి రోజా

నగరి: మండలంలోని తడుకుపేట గ్రామంలో శుక్రవారం ముత్యాలమ్మ తిరునాళ్ల వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆచారం ప్రకారం మొక్కులు తీర్చుకున్నారు. సామూహికంగా ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. జెడ్పీటీసీ సభ్యులు గాంధీ ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు మంత్రి ఆర్కేరోజా హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మను దర్శించుకుని అర్చనలు చేయించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాటతప్పని నేత సీఎం జగన్



ఎన్నికల ప్రచారంలో రామ్‌ప్రసాద్ రెడ్డి

నగరి: మాట తప్పని, మడమతిప్పని నేత సీఎం జగన్ అని మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్రాజుకుప్పం దళితవాడలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న మరో ఐదేళ్లు సీఎంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఎంపీపీ భార్గవి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, నిరంజన్ రెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

మేమంతా వైఎస్సార్‌సీపీ వెంటే..



మాట్లాడుతున్న గ్రామస్తులు

వెదురుకుప్పం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి ఓటు వేసి గెలిపిస్తామని మండలంలోని దామరకుప్పం గ్రామస్తులు స్పష్టం చేశారు. తమ గ్రామంలో 80 శాతం కుటుంబాలు వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నాయని చెప్పారు. గ్రామంలో కొందరు టీడీపీలో చేరినట్లు దుష్ప్రచారం జరగడంతో గ్రామస్తులు శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించి టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. తామంతా సీఎం జగనన్న అందిస్తున్న పథకాలతో లబ్ధి పొందామని గ్రామంలో టీడీపీలో చేరినట్లు ఎల్లో మీడియాలో పేర్లు వచ్చాయని అది వాస్తవం కాదన్నారు. టీడీపీ అభ్యర్థి థామస్‌కు ఓటేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ మునిచంద్రారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిరత్నంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ జగదీశ్ రెడ్డి, గ్రామానికి చెందిన యువత మునికృష్ణారెడ్డి, గుణవర్ధన్‌రెడ్డి, మురహరిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నాదముని రెడ్డి, శ్రీరాములు, జితేంద్రరెడ్డి, రవిరెడ్డి, అర్జునరెడ్డి పాల్గొన్నారు.

రోజా గెలుపే లక్ష్యం



ఓట్లు అభ్యర్థిస్తున్న కుమారస్వామిరెడ్డి

పుత్తూరు: జగనన్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు చారిత్రక అవసరమని వైఎస్సార్‌సీపీ నేత వై.కుమారస్వామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపాలిటీ 13వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. జగనన్న సైనికులుగా, నగరి అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మన ఆడపడుచు మంత్రి రోజమ్మను మరోసారి నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్, కౌన్సిలర్లు బాలసుబ్రమణ్యం, బాలాజీ, చిట్టిబాబు, నాయకులు దిలీప్, కడియాలనాయుడు, దావూద్, అలీ, ప్రభాకర్, నటరాజ్, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం పరిశీలన

పెనుమూరు(కార్వేటినగరం): గంగాధరనెల్లూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కృపాలక్ష్మి గెలుపే లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కామసాని విజయకుమార్ రెడ్డి చెప్పారు. శుక్రవారం పెనుమూరు మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో స్థానిక నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, బూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

నగరి: సార్వత్రిక ఎన్నికలు–2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, అత్యవసర శాఖల్లో పని చేసే ఉద్యోగులు, పీడబ్ల్యూడీ, డ్రైవర్లు వారి ఓటు హక్కును ఈ నెల 5, 6 తేదీల్లో వినియోగించుకోవచ్చని ఎన్నికల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 170–నగరి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రం పుత్తూరు జెడ్పీ ఉన్నత(బాలికల) పాఠశాల, పుత్తూరులో ఏర్పాటు చేశామన్నారు.

వృద్ధులకు చంద్ర గ్రహణం

తడిగుడ్డతో గొంతు కోసే రకం



ఉన్నూర్ సాల్లో మాత్రం పేదోళ్లకు మంచి చేస్తా.. అంటూ అరచేతి గిపెట్టి చంద్రబాబు వాస్తవానికి తడి గుడ్డతో గొంతు కోసే రకమని తెలిసిపోయింది. లేకుంటే మాకీ పరిస్థితి ఏంటి? లక్షణంగా వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి ఇస్తున్న పింఛను రాకుండా చేశారు. సచివాలయాలు, బ్యాంకులు అంటూ మండుటెండల్లో తిరగాల్సి ఖర్మ పట్టింది. మాకు ఏదైనా జరిగితే ఈ బాబు వచ్చి చూస్తాడా? మా ఉసురు ఊరికే పోదు. తగిన ఫలితం అనుభవిస్తాడు.

– అనంగి చెంగమ్మ, పుత్తూరు దళితవాడ

నాకు పింఛన్ రాలేదు..



నేను పింఛన్ కోసం శుక్రవారం సచివాలయం వద్దకు వెళ్లాను. అక్కడి సిబ్బంది మీ బ్యాంకు ఖాతాలో పడిందని చెప్పారు. నేను ఆటోలో నిండ్ర బ్యాంకు వద్దకు వెళ్లి పింఛన్ ఇవ్వమని కోరాను. మీ అకౌంట్‌లో పింఛన్ పడలేదని చెప్పారు. మళ్లీ తిరిగి సచివాలయం వద్దకు వచ్చాను. వారు బ్యాంకు ఖాతాల్లోనే వేస్తారు అని చెప్పారు. ఆటోలో రెండుసార్లు తిరిగితే రూ.400 అయింది. కానీ పింఛన్ రాలేదు. ఇదివరకు వద్దఅవ్వగా ఈసుకుని ఆటోవాడికి ఇచ్చాను. మమ్మల్ని ఇంత ఇబ్బంది పెట్టేలా చేసిన వారికి ఏమి వస్తుంది ?

– మారయ్య, నెట్టేరి యానాదికాలనీ

నిండ్ర బ్యాంకు వద్ద వేచి ఉన్న వృద్ధులు



మండుటెండలో ఒకరికి ఒకరు తోడుగా..



- అధికారం కోసం మా ప్రాణాలను బలిస్తావా ?
- ఓటు వెయ్యకపోయినా జగన్ మంచి చేశాడు
- కానీ చంద్రబాబు ఇంత దుర్మార్గుడని తెలియకపాయే !
- మండుటెండల్లో నిప్పులు చెరిగిన వృద్ధులు

పుత్తూరు: అధికారం కోసం చేతులు కాళ్లు లేని మా ముసలోళ్లను బలిస్తారా? చంద్రబాబు ఇంత దుర్మార్గుడని తెలియదమ్మా ! మా పింఛన్ డబ్బుకు ఈ చంద్రగ్రహణంలా చంద్రబాబు మా పాలిట పట్టాడు. అందుకే మాకీ అవస్థలు. ఈ గ్రహణం ఈనెల 13 నాటికి గాని వదిలిపెట్టేట్టు లేదు!.. అంటూ వృద్ధులు మండుటెండల్లో నిప్పులు చెరిగారు. పింఛన్ల కోసం వృద్ధులు మూడో రోజు బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు.

చంద్రబాబు నిర్వాకంతోనే..



నాకు 90 ఏళ్లు. వయోభారం కారణంగా కాళ్లు నిలవడం లేదు. మా గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 4 కిలోమీటర్లు దూరం. దీనికి తోడు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఇంటికి తెచ్చి పింఛన్ ఇచ్చేవాడు. చంద్రబాబు నిర్వాకం వల్ల కిందటి నెల పింఛన్ సచివాలయానికి వెళ్లి తెచ్చుకున్నా. ఈ నెల బ్యాంకులో వేశామని చెప్పారు. ఐదేళ్లలో ఇలా ఎప్పుడూ అవస్థలు ఎప్పుడూ లేదు. చంద్రబాబుకు మా గోడు తప్పక తగిలి నాశనమై పోతాడు.

– లక్షమ్మ, పింఛన్‌దారులు, కలికిరిఅండ్లు, కార్వేటినగరం

ఈ ఐదేళ్లు బాధ తెలియలేదు



ప్రతి నెల ఒకటో తేదీనే వలంటీర్లు మా ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తాండ్రి. ఈ ఐదేళ్లు ఎలాంటి బాధ తెలియకుండా సొమ్ము అందింది. కానీ చంద్రబాబు ఏదో చేసినాడంట. మొన్న నెల సచివాలయంలో ఇస్తామని ఇప్పుడు బ్యాంకులో వేశాము అంటున్నారు. ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదు. రాజకీయాలు చేసి మా ముసలోళ్లకు అన్యాయం చేయవద్దు చంద్రబాబు.

– టి.చిలకమ్మ, పెద్దతయ్యూరు, శ్రీరంగరాజపురం

మా మీద ఎందుకీ కక్ష ?



నేను అనారోగ్యంతో బాధ పడుతున్నా. నాకు నడిచేందుకు కాళ్లు కూడా సహకరించడం లేదు. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్లు ఇంటికి తెచ్చి పింఛన్ ఇచ్చేవాడు. చంద్రబాబు వద్దన్నాడని ముందు నెల ఆపేశారు. మా పింఛన్ డబ్బులు బ్యాంకులో వేశామని చెప్పడంతో ఇక్కడికి వచ్చా. బ్యాంకు వారు మీ లావాదేవీలు ఎప్పుడో నిలిచిపోయాయి. మీ ఆధార్‌కార్డు తీసుకొస్తే.. పింఛన్‌లో కొంత నిలుపుకుని ఇస్తామన్నారు. చంద్రబాబు మాలాంటి డబ్బులు బ్యాంకులపై ఎందుకు కక్ష సాధింపు ? మా గోడు తప్పక తగులుతుంది.

– మునిరాజమ్మ, శివాలయం వీధి, కార్వేటినగరం

ఏమొస్తుందో అర్థం కాలేదు..



పింఛన్లు తీసుకునేందుకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ప్రతి నెలా నా మనుమడు జగన్ ఒకటో తేదీ రాగానే వలంటీర్‌తో పింఛన్ మా ఇంటి వద్దకే ఇచ్చి పంపేవాడు. ఇంతటి మండుటెండల్లో మమ్మల్ని ఇలా తిప్పడం వల్ల చంద్రబాబుకు ఏమొస్తుందో అర్థం కావడం లేదు.

– పి.మునిరాజమ్మ, శ్రీరంగరాజపురం

ఇన్ని కష్టాలు పడాలా..?



పింఛన్ కోసం రెండురోజులుగా బ్యాంకు వద్దకు వెళ్లాను. ఈరోజు తీసుకున్నా. ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చినప్పుడు ఎంతో బాగుండేది. బ్యాంకు వద్ద ఎండకు నిలబడలేక నిన్న వెనక్కి వచ్చేశా. ఈ రోజంతా లైన్‌లో నిల్చుని పింఛన్ తీసుకున్నా. ఇలా తీసుకోవడం చాలా కష్టం.

– ఎస్‌ఎం బాషా, నిండ్ర

చెప్పింది చేసే అలవాటు చంద్రబాబుకు లేదు



పార్టీలో చేరిన లోకనాథం నాయుడితో కలిసి ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

- కాని ఇచ్చిన మాట కోసం నిలబడే నేత సీఎం జగన్
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం: ప్రజల కోసం ఇచ్చిన మాటను నెరవేర్చడం చంద్రబాబుకు అలవాటు లేదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని పాలసముద్రం, బాలక్కప్పురం, ఆముదాల, పాలసముద్రం పంచాయతీల్లో పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మం, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. అధికారం కోసం అబద్ధాలు, మాయమాటలు చెప్పడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. ఎన్నికలు వచ్చేసరికి టీడీపీ నాయకులు పచ్చ చొక్కాలు, కండువాలు వేసుకుని పగటి వేషాళ్ల మాదిరిగా గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతూ న్నారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే తప్ప ఎలాంటి పథకం వచ్చేది కాదన్నారు. జగన్ అంటే నిజం అని చంద్రబాబు అంటే అబద్ధం, మోసం, కుట్రలు, వెన్నుపోటుదారుడని అందరికీ తెలిసిందే అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసిన మనసున్న మారాజు జగనన్నే అన్నారు. ఏపీని అసంబద్ధంగా చీల్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆంధ్రా ద్రోహులవుతారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని పచ్చ మీడియాలు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అనంతరం నిశ్శంకపురంలో టీడీపీ నాయకుడు లోకనాథనాయుడు అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివప్రకాష్ రాజు, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసీరామ్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు అన్నామలై, సినీ నిర్మాత షణ్ముగం, రైతు భరోసా చైర్మన్ కోఆప్షన్ మెంబర్ వేలు, సింగిల్‌విండో డైరెక్టర్ లిల్లీ, సర్పంచ్‌లు అనసూయ, శశి, భాన్య రెడ్డి, మహేష్‌బాబు, అయ్యప్ప, సరసింహులు, నాయకులు త్యాగరాజ్, ఆరుల్ పాల్గొన్నారు.

నగరిని మరింత అభివృద్ధి చేస్తా



వన్నెకుల క్షత్రియ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రోజా

- వన్నెకుల ఆత్మీయ సమావేశంలో మంత్రి రోజా

పుత్తూరు: నగరి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజా అన్నారు. శుక్రవారం స్థానిక ఏకేకే కల్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జరిగిన వన్నెకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజాను సత్కరించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో గొప్పగా జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనతో పోల్చి చూస్తే తెలిసిపోతుందన్నారు. చంద్రబాబుకు బీసీలు అంటే ఒక క్లాస్ మాత్రమేనని, అదే జగనన్న బీసీలను ప్రభుత్వానికి బ్యాక్‌బోన్‌గా భావిస్తారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో బీసీలకు సమున్నత స్థానం కల్పించారని తెలిపారు. ఇందుకు సిపాయి సుబ్రమణ్యంను ఎమ్మెల్సీగా చేయడమే ఒక నిదర్శనం కాగా, భరత్‌ను ఎమ్మెల్సీగా, పార్టీ అధ్యక్షుడిగా పదవులు ఇవ్వడమే కాకుండా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పించారని వివరించారు. రాష్ట్ర క్యాబినెట్‌లో 11 మందికి స్థానం కల్పించారని తెలిపారు. 35 ఏళ్ల పాటు నగరి ఎమ్మెల్యేలుగా పనిచేసిన రాజకీయ ఉద్దండులు సైతం చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలు తాను చేసినట్టు చెప్పారు. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తానని, ప్రజలు మరో అవకాశం తనకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు మధుసూదన్ రెడ్డి, నగరి వన్నెకుల క్షత్రియ సంఘ ప్రతినిధులు ఏఎస్ వెంకటేశన్ రెడ్డి, కె.బాస్కర్‌రెడ్డి, కె.వెంకటేశులు, కె.మనోహర్‌రెడ్డి, ఏ.మురళీరెడ్డి, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, కౌన్సిలర్లు రమేష్, గుణ, నింద్ర, ఎంకటాచారు సర్పంచులు బాబురెడ్డి, చంద్రారెడ్డి, సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కె.మురగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకే ప్రజాబలం

పుత్తూరు: జగనన్న పక్షాన ప్రజాబలం ఉందని, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయ దుందుభి మోగిస్తుందని మంత్రి, నగరి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజా స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం వడమాలపేట మండలం పూడి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రోజా మాట్లాడుతూ జగనన్న సైనికులుగా పనిచేస్తున్న తనను నగరి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రోజమ్మ గెలుపుకు సైనికుల్లా కృషి చేస్తాం

నగరి: మంత్రి ఆర్కేరోజా గెలుపునకు సైనికుల్లా పని చేస్తామని కువైట్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. శుక్రవారం నగరిలోని నివాస కార్యాలయం వద్ద వారు మంత్రి ఆర్కే రోజాను వారు కలిశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ కోసం సైనికుల్లా పని చేస్తామని నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీని సాధిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కువైట్‌లో ఉన్న మన రాష్ట్రానికి చెందిన వారికి ఏ సమస్య వచ్చినా, ఏమి సాయం కావాలన్నా జగనన్న ఆదుకున్నారని తెలిపారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, జగనన్నకు ప్రచారం చేసి గెలిపించాలని బాధ్యత తీసుకున్నట్టు చెప్పారు. కువైట్‌లో 2 లక్షల పైగా రాష్ట్ర ఓటర్లు ఉన్నారని, వారి కుటుంబాలను నేరుగా కలిసి ఓట్లను జగనన్నకు వేసేలా కృషి చేస్తామన్నారు. 2019 కన్నా ఎక్కువ మెజారిటీ వైఎస్సార్‌సీపీకి వచ్చేలా శాయశక్తులా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, గల్ఫ్ అడ్వైజర్ మహేశ్వర్ రెడ్డి, కువైట్ కన్వీనర్ రమణ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్‌కుమార్ రెడ్డి, పోలి గంగిరెడ్డి, రమణా రెడ్డి, గజ్జల నరేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి రోజా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు



కువైట్ వైఎస్సార్‌సీపీ నేతలతో మంత్రి రోజా

బంధువు అంటూ బలవంతంగా కండువా వేశాడు



వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబు కుటుంబ సభ్యులకు టీడీపీ కండువా కప్పుతున్న థామస్



వైఎస్సార్‌సీపీలోనే నా పయనం అంటూ పార్టీ కండువా కప్పుకుంటున్న బాబు

కార్వేటినగరం: ''ఎన్నికల ప్రచారానికి మా గ్రామానికి వచ్చిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ మీరు మా బంధువులు అంటూ మా కుటుంబ సభ్యులతో మాట కలిపాడు. ఉన్నట్టుండి టీడీపీ కండువా కప్పి కుశలాలడం పొందాడు. ఇందుకు మేము అంగీకరించక పోయినా బలవంతంగా వేసి, పచ్చపత్రికల్లో తాము టీడీపీలో చేరినట్లు ప్రకటించుకున్నాడు.. నా ప్రాణం ఉన్నంతవరకు వైఎస్సార్‌సీపీలో ఉంటా'' అని ఎర్రమరాజుపల్లి గ్రామానికి చెందిన బీ.బాబు అన్నారు. శుక్రవారం ఎర్రమరాజుపల్లిలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె ప్రతిభాగాంధీ, ఎంపీపీ లత ఆధ్వర్యంలో బాబు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఓటు హక్కు వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి పని చేశానని, వైఎస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం అనంతరం వైఎస్సార్‌సీపీలో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కీలక నేతగా ఉంటున్నాను అని తెలిపారు. అది జీర్ణించుకోలేని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ బంధువులమంటూ బలవంతంగా కండువా వేసి ఇబ్బంది పెట్టాడని ఆరోపించారు.

సాధ్యం కాని హామీలతో బాబు జిమ్మిక్కులు



ఎర్రమరాజుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిభా గాంధీ



రాజుల కండ్రిగలో ప్రతిభాగాంధీని గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కార్వేటినగరం: మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా అమలు చేసే నైజం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రమరాజుపల్లి పంచాయతీ, రాజులకండ్రిగ గ్రామాల్లో ఎంపీపీ లత, వైస్ ఎంపీపీ మణెమ్మ, సుబ్రమణ్యం, సర్పంచ్ చిన్నబ్బరెడ్డి, ఎంపీటీసీ రాధికారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ కూటమి చెప్పే అబద్ధపు వాగ్దానాలు కావాలా ? లేక చెప్పింది చేసే జగనన్న పాలన కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, ధనంజయవర్మ, జిల్లా కోఆప్షన్ ధనంజయరెడ్డి, చెంచయ్య, సుబ్రమణ్యం, ధనంజయులు, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగనన్న సేవలు అవసరం



ప్రచారం నిర్వహిస్తున్న సెల్వమణి

నగరి: రాష్ట్రానికి జగనన్న సేవలు, నగరికి మంత్రి రోజా సేవలు అవసరమని మంత్రి భర్త రాయల సీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎన్నికల్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మంత్రి రోజాను మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బిలాల్, నాయకులు జైలాల్దీన్, అమానుల్లా, బిలాల్, మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీలను నమ్మవద్దు

శ్రీరంగరాజపురం: చంద్రబాబు, పవన్, బీజేపీ ఉమ్మడి పార్టీల మోసపూరిత బూటకపు హామీలను ప్రజలు నమ్మవద్దు అని మండల కన్వీనర్ మణి అన్నారు. మండలంలోని ముద్దుకుప్పం గ్రామంలో స్థానిక సర్పంచ్ గిరిబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మణి మాట్లాడుతూ బాబు మేనిఫెస్టో మోసాల మేనిఫెస్టో అని అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేయడానికి బాబు అండ్ కో సిద్ధమయ్యారని అన్నారు. ప్రజలు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మంచి జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని, ఎంపీ రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సిద్దయ్య, నాయకులు శేనయ్య, హరిప్రసాద్‌రెడ్డి, జనార్దన్, హరి, బాబు, భూపతిరెడ్డి, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ సేవకురాలిగా పని చేస్తా



బండార్లపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

- సీఎం జగనన్నతోనే పేదల తలరాతలు మారుతాయి
- ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

వెదురుకుప్పం: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సేవకురాలిగా పని చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి కె.కృపాలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని పూలవారికండ్రిగ, బండార్లపల్లె, కొమరగుంట, ఎస్సీ కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో చరిత్ర సృష్టించి పేదలకు వెన్నదన్నుగా నిలిచినట్లు చెప్పారు. జగనన్న పాలనలో మహిళలకు ఆర్థిక భరోసాతో పాటు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత కల్పించి గుర్తింపునిచ్చినట్లు పేర్కొన్నారు. జగనన్న సీఎంగా ఉంటేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, జెడ్పీటీసీ సుకుమార్, రాష్ట్ర కార్యదర్శులు బండి గోవర్ధనరెడ్డి, ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ మునిచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు దాక్షాయణి, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు మునిరత్నంరెడ్డి, గురవారెడ్డి, లోకిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, చిన్నబ్బరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, ఏఎంసీ డైరెక్టర్ ఆత్మారం సురేష్ రెడ్డి, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నాయకులు భీమశంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ జగదీశ్ రెడ్డి, వెంకటేశ్, విజయశేఖర్‌రెడ్డి, పురందర్‌రెడ్డి, బాలాజీరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బొజ్జారెడ్డి, సోము పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

పాలసముద్రం: గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్యామల, జెడ్పీటీసీ సభ్యుడు అన్నామలై తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రామమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో బ్యాంకుల ద్వారా అయినా వారానికి మూడు రోజులు నీరు సరఫరా చేయాలని తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ పనులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధిహామీ సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, వైస్ ఎంపీపీ–2 పుష్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.